# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 26 డిసెంబర్ 2025 | ■ 10 పేజీలు




■ చర్చిల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు
■ భక్తి శ్రద్ధలతో క్రీస్తు ఆరాధనలు
■ భక్తులతో కిక్కిరిసిన చర్చి ప్రాంగణాలు
■ మందమర్రి, కాసిపేట చర్చిల్లో మంత్రి వివేక్, ప్రజాప్రతినిధుల ప్రత్యేక ప్రార్థనలు
■ సెయింట్ థామస్ చర్చిలో ఆధ్యాత్మికత
■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భక్తి శ్రద్ధలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు


## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

Special story

09

## అవసరంలేని మందులు..

## అర్హతలేని వైద్యం..!




■ గ్రామాల్లో ఆర్ఎంపీల ఇష్టారాజ్యం ■ అశాస్త్రీయ వైద్యంతో ప్రాణాలు హరీ
■ గ్రామాల్లో డాక్టర్లుగా చెలామణి అవుతున్న పీఎంపీలు, ఆర్ఎంపీలు
■ ధనార్జనే ధ్యేయంగా రోగుల ప్రాణాలతో చెలగాటం
■ రోగులకు ఎక్కువ డోసు మందులిస్తూ ప్రాణాలను హరిస్తున్న వైనం
■ ధనార్జనే ధ్యేయంగా విచ్చల విడిగా యాంటిబయాటిక్స్, స్టెరాయిడ్స్
■ ఉమ్మడి జిల్లాలో ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు వైద్యులు
■ అడ్డగోలుగా ఆసుపత్రులకు అనుమతులు జారీ
■ వ్యాపార కేంద్రాలుగా మారిన ఆర్ఎంపీ డాక్టర్ల వైద్యశాలలు

ఉమ్మడి జిల్లాలో వైద్యం విచ్చలవిడిగా మారింది. అర్హతలు లేకున్నా వైద్య చికిత్సలు చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. తెలిసీ తెలియని వైద్యం చేస్తూ స్థానిక డాక్టర్లు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం అనుమానాలకు దారి తీస్తోంది. ఎంబీబీఎస్ అర్హతలతో ఏకంగా మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులు నడిపేవారు కొందరైతే...తాను చదువుకున్న డిగ్రీని కాదని, మరో విభాగంలో చికిత్స అందిస్తున్న వారు మరికొందరు ఉన్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు మోతాదుకు మించి రోగులకు మందులు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. రోగి త్వరగా కోలుకోవడానికి చికిత్స పద్ధతులకు విరుద్ధంగా ఓవర్ డోస్ ఇస్తున్నారు.. యాంటీబయాటిక్స్‌తో పాట ఏకంగా స్టెరాయిడ్స్ ఇస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో మూత్ర పిండాలు, ఊపిరితిత్తుల సమస్యలు ఎదురవుతున్నాయని, ఇటీవల కాలంలో ఈ తరహా వ్యాధి గ్రస్థుల సంఖ్య పెరుగుతున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు.. ఈ వ్యవహారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. ప్రాథమిక చికిత్స కేంద్రాలుగా ఉండాల్సిన చోట బెడ్లు, మెడికల్ ల్యాబ్‌లతో పాటు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లో వారి వ్యాపారాన్ని మూడు పూవులు.. ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

6



## దారికాసిన మృత్యువు

■ చికిత్స చేయించుకుని వస్తుండగా ఘోర ప్రమాదం ■ లోయలో పడ్డకారు
■ ఐదుగురు మహిళల మృతి ■ చంద్రాపూర్ ఆస్పత్రిలో క్షతగాత్రులకు చికిత్స..

అత్యాశలు లేని ఆ పేద కుటుంబం వైద్యం కోసం పొరుగు రాష్ట్రానికి వెళ్లింది. చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకుంటే అంతా బాగుంటుంది అనుకున్న ఆశలు మధ్యలోనే ఆవిరయ్యాయి. విధి వక్రీకరించి మృత్యువు కారు రూపంలో వచ్చి నలుగురు మహిళలను బలితీసుకుంది. బుధవారం అర్ధరాత్రి మహారాష్ట్ర సరిహద్దులో జరిగిన ఈ ఘోర ప్రమాదం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలి

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలని సిద్దేశ్వర్ సంస్థాన్ చైర్మన్ ఇంగ్లే కేశవ్‌రావ్ అన్నారు. మండలంలోని పట్నాపూర్‌లో గురువారం పరమ హంస సద్గురు పులాజీబాబ సమాధి మహోత్సం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పులాజీబాబా ధ్యాన మార్గంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎంతో మార్పు వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యాన సాధన చేయాలని దీంతో ప్రశాంతత లభిస్తుందన్నారు.



10



## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

■ ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్
■ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలి
■ నూతన డీసీసీ కార్యాలయం ప్రారంభం
■ నూతన డీసీసీ కార్యాలయం ప్రారంభం
■ హాజరైన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్..

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని పార్టీ శ్రేణులు ప్రారంభించారు. గత కొన్నాళ్లుగా పార్టీ నేతల ఇళ్లే డీసీసీ కార్యాలయాలుగా కొనసాగిన తరుణంలో ఇటీవల నూతన డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన నరేష్ జాదవ్ నూతన డీసీసీ కార్యాలయాన్ని ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జిల్లాలో తొలిసారిగా డీసీసీ కార్యాలయాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభించారు.



## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

■ చైనా మాంజాతో పక్షులకు ముప్పు..
■ మాంజాను నిషేధించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్

## సర్పంచ్ ఎన్నికల్లో మనోళ్లే పార్టీకి ద్రోహం చేశారు

■ పదేళ్లలో ప్రజలకు కేసీఆర్ చేసింది శూన్యం
■ మరో పదేళ్లు కాంగ్రెస్ పాలనే ఉంటుంది
■ మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు





# పట్టణ అభివృద్ధికే రహదారి విస్తరణ

- మంత్రి వివేక్ వెంకటస్వామి
- నష్టపోకుండా చూడాలంటూ బాధితుల మొర



**చెన్నూర్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)** ప్రజల సౌకర్యార్థం చెన్నూరు నియోజకవర్గంలో అంతర్గత రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి పట్టణం దీపక్ నగర్ వార్డులో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణం చేపట్టి దాదాపు 70 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ లో 12 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు కొరకు 18 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. స్మశాన వాటిక కొరకు సాంకేతిక అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, అంబేద్కర్ భవన్ నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకంలో భాగంగా చెన్నూర్, క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీలలో 100 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లు కేటాయించడం జరిగిందని, అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొదటి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మరో విడతలో అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మందమర్రిలో బస్సు సౌకర్యంపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మందమర్రిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, సిఎస్ఆర్, డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకం కింద ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో రహదారులు, మురుగు కాలువలు, సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రతీ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచ్‌ల సంఘం కార్యవర్గం ఎన్నిక



**ముథోల్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)** ముధోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల సర్పంచ్‌ల సంఘం కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. మండల సర్పంచ్‌ల సంఘం గౌరవ అధ్యక్షుడు ఆత్మస్వరుప్ (మచ్కల్), అధ్యక్షుడుగా కల్లేడ కిష్టయ్య(బోరిగాం), ఉపాధ్యక్షుడు దుమానాయక్ (ఎడ్బిడ్ తాండ), ప్రధాన కార్యదర్శి బోమ్మెల గంగాధర్ (రాంటేక్), కోశాధికారి అప్పల రాజు (గన్నోర), మౌనిక మహేందర్ రెడ్డిలను ఎన్నుకున్నారు. సర్పంచ్‌ల కార్యవర్గాన్ని మండల బీజేపీ సర్పంచ్‌ల ఎన్నికల ఇన్ చార్జి పట్టేపూరం మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. సంఘం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ సర్పంచ్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రాంచందర్ రెడ్డి, నక్క మల్లేష్, గణేష్ యాదవ్, కరిపే రమేష్, మలింగి లక్ష్మిగంగాధర్, మైత్రి నారాయణ, బీజేపీ నాయకులు లక్ష్మినారాయణ, విఠల్ రావు, ధర్మపురి శ్రీనివాస్, లడ్డు పోతన్న, బోరిగాం సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నేరడిగొండ, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బోథ్ రోడ్డు చించోలి హనుమాన్ ఆలయం వద్ద ట్రాలీ ఆటో ద్విచక్ర వాహనం ఢీ కొన్నాయి. బైక్ పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర కాయలు కావడంతో ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో మృతి చెందడంతో దిన వ్యక్తి బలంపూర్ గ్రామం బజరత్నూర్ మండలం, అలాగే ఆటోలో ఉన్న వారికి కూడా ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరికొందరికి స్వల్పగాయాలు అయ్యాయని.. వీరిని అదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్సై ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

## బిజేపీలో చేరిన కాంగ్రెస్ సర్పంచ్

**సారంగాపూర్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)** సారంగాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ రాథోడ్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గురువారం బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ బీజేపీలో చేరడం అభినందనీయమని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలున్నారు.



## ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

### మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)** ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణం కొరకు చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జైపూర్ మండలంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ నిర్మాణం కొరకు 25 లక్షల రూపాయలు మంజూరు చేసి త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, షెడ్యూల్డ్ తెగల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జైపూర్ మండలంలో మూసివేసిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోగల నర్సరీ తిరిగి ప్రారంభించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన సర్పంచ్‌లకు సన్మానం

**దండేపల్లి, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)** ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో గెలిచిన ఆర్య వైశ్యులకు దండేపల్లి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘన సన్మానం చేశారు జన్నారం మండలంలోని పోనకల్ సర్పంచ్ జక్కుల భుమేష్ సుష్మా, ఉడుంపూర్ సర్పంచ్ జొన్నల శేఖర్‌కు మేదరిపేటలో శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో దండేపల్లి మండలంలోని వివిధ గ్రామాల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు గ్రామ కార్యదర్శి క్షమాపణ చెప్పాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)** జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించిన వాంకిడి గ్రామ కార్యదర్శి శివ్ కుమార్ క్షమాపణ చెప్పాలని ఆసిఫాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు డిమాండ్ చేశారు. కార్యదర్శి తీరును నిరసిస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిల్చోని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మీడియా ప్రతినిధులు మాట్లాడారు సర్పంచ్ ప్రమాణస్వీకారం న్యూస్ కవరేజ్‌కు వెళ్లిన ఓ జర్నలిస్టు పట్ల పంచాయతీ కార్యదర్శి దురుసుగా ప్రవర్తించడంతో పాటు నీసంగతి చూస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. మీడియా ప్రతినిధులకు గ్రామ కార్యదర్శి బహిరంగ క్షమాపణ చెప్పాలని.. సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





## క్రిస్మస్ పండగను మత సామరస్యంతో
# సంతోషంగా జరుపుకోవాలి

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**









**మంచిర్యాల, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
క్రిస్మస్ పండుగను ప్రజలందరూ మత సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని సోమగూడెంలో గల కల్వరి చర్చ్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజలు ప్రతి పండుగను మత సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని, ఈ నేపథ్యంలో క్రిస్మస్ పండుగకు హాజరు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సహాయం చేయాలని, వారికి చేయూత అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలని, ప్రజా సేవ చేయడం అదృష్టంగా భావించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులైన నిరుపేదలకు అందే విధంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగానికి ప్రతీక అని, ప్రతి చర్చ్ కు పెయింటింగ్, విద్యుత్ దీపాలంకరణ కొరకు 30 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పండగపూట మున్సిపల్ కార్మికులు పస్తులా?

**సీఐటీయూ జిల్లా సహాయక కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి**



**కాగజ్‌నగర్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణ మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో నాలుగో రోజు కార్మికులు ఖాళీ ప్లేట్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయక కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి మాట్లాడుతూ కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే బకాయిగా ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ నిధులు సుమారు కోటి యాభై లక్షల రూపాయలు చెల్లించాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. గత నాలుగు నెలలుగా వేతనాలు అందక మున్సిపల్ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పనిచేసిన కాలానికి తగిన వేతనాలు చెల్లించాలంటూ ఆందోళన చేస్తే తప్ప అధికారుల నుంచి స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారుల తీరు మారడం లేదని విమర్శించారు. కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి శంకర్, మున్సిపల్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ్, మల్లేశ్, రమేష్, లక్ష్మి, ఈశ్వరమ్మ, దుర్గమ్మ, శోభ, ప్రియదర్శిని, తిరుపతి, బాపు, లక్ష్మణ్, మహేందర్, రాకేష్, మున్సిపల్ కార్మికులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గ్రామ స్వరాజ్యం సమ్మేళనానికి
# లోతరే సర్పంచ్ శంకర్

**జన్నారం, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
10 టీవీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన (గ్రామస్వరాజ్యం) అనే సర్పంచుల సమ్మేళనానికి జన్నారం మండలం లోతుర్రె గ్రామ సర్పంచ్ బోడ శంకర్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోడ శంకర్ లోతరే గ్రామంలో ఉన్న సమస్యలపై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా గూడ శంకర్ను సన్మానించి ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ చేతుల మీదుగా మెమెంటోనీ అందజేశారు. గ్రామపంచాయతీ సమస్యలను 10 టివి వేదికగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. మారుమూల ప్రాంతం నుండి తనకు ఆహ్వానం అందడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. శంకర్ స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ సహకారంతో తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.


## బీజేపీ జాతీయ ప్రధాన
# కార్యదర్శికి స్వాగతం

**నిర్మల్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావుకు నిర్మల్‌లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం స్వాగతం పలికారు. అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పులాజీ బాబా దర్శనం కోసం వెళ్తుండగా మార్గమధ్యంలో కొండాపూర్ బైపాస్ వద్ద వారిని బిజెపి సీనియర్ నాయకులు స్వాగతం పలికారు. రావుల రామనాథ్ , బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ అల్లం భాస్కర్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొండాజి శ్రావణ్, విజయ్ గిల్లి కౌన్సిలర్స్ ఏడిపల్లి నరేందర్, పద్మాకర్ పట్టణ కార్యదర్శి కందుల రవి, జింక సూరి, సుంకరి రాజేష్ తదితరులున్నారు.



# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్**



**ఆసిఫాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
చైనా మాంజా నైలాన్/సింథటిక్ దారంతో గాజుపొడి పూతతో తయారై ఉండటంవల్ల అత్యంత ప్రాణాంతకమని వాహనదారులు, పాదచారులు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. ద్విచక్ర వాహనాలపై వేగంగా ప్రయాణిస్తున్న సమయంలో ఈ దారం మెడకు లేదా ముఖానికి తగిలితే తీవ్రమైన గాయాలు, రక్తస్రావం జరిగే ప్రమాదం ఉందన్నారు. దారం చాలా సన్నగా ఉండటంతో గాలిలో వేలాడుతున్నట్లు కనిపించదని పేర్కొన్నారు. వాహనదారులు పూర్తిగా ముఖాన్ని కవర్ చేసే విండ్ షీల్డ్ ఉన్న హెల్మెట్ ధరించాలని, ఫ్లైఓవర్లు మరియు గాలిపటాలు ఎక్కువగా ఎగిరే ప్రాంతాల్లో వాహనాల వేగాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్‌తో తయారు చేసిన ఈ మాంజా పట్టుకొని పక్షులు, మూగజీవాలతో పాటు మనుషులూ ప్రమాదాల బారిన పడుతున్నారు. దీన్ని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చైనా మాంజాను నిషేధించాయి. 2016 జనవరి 13న ప్రభుత్వం జీవో 2ను వెలువరించింది. దీని ప్రకారం చైనా మాంజాను విక్రయిస్తూ పట్టుబడితే రూ.లక్ష జరిమానా, జైలు శిక్ష విధించవచ్చు.
చైనీస్ మాంజా అమ్మకం, వినియోగం చట్టరీత్యా నేరమని, పర్యావరణ పరిరక్షణ చట్టం, భారతీయ న్యాయసంహిత కింద భారీ జరిమానాతో పాటు ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. చైనీస్ మాంజా అమ్మకం లేదా రవాణా సంబంధిత సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు నేరుగా లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలని జిల్లా ప్రజలను కోరారు.

## వాజ్‌పేయికి అదిలాబాద్‌తో
# విడదీయరాని బంధం

**ఆదిలాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
మాజీ ప్రధాని, స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయికి అదిలాబాద్‌తో ప్రత్యేక అనుబంధం ఉంది. బీజేపీ కంటే ముందు జనసంఘ్ పార్టీ కొనసాగుతున్న సమయంలో 1973లో వాజ్‌పేయి అదిలాబాద్‌లో పర్యటించారు. జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన గందే యాదవ్ రావు ఇంటికి ఆయన వచ్చారు. 1987లో జిల్లాకు రెండోసారి వచ్చినప్పుడు, వాజ్‌పేయి యాదవ్ రావు కుమారులైన గందే విజయ్ కుమార్, గందే కృష్ణకుమార్, మోహన్ కుటుంబ సభ్యులను కలిశారు.









# శాంతికి ప్రతిరూపం ఏసుక్రీస్తు



■ ప్రార్థన మందిరాల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు ■ చర్చీల్లో బైబిల్ సందేశాలు ■ భక్తి శ్రద్ధలతో క్రీస్తు ఆరాధనలు ■ భక్తులతో కిక్కిరిసిన చర్చి ప్రాంగణాలు

■ విద్యుద్దీపాల అలంకరణతో వెలిగిపోయినమందిరాలు ■ క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : మంత్రి వివేక్ వెంకట స్వామి ■ కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు

**మంచిర్యాల, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)** కుల, మత తారతమ్యాలు లేకుండా ప్రతి పండుగను ప్రజలందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని జరుపుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల ఐఈఎం చర్చ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రతి పండుగను ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రజలందరూ సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగానికి ప్రతీక అని, ప్రతి చర్చికి పెయింటింగ్, విద్యుత్ దీపాలంకరణ కొరకు 30 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అర్హులైన మైనారిటీ విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించేందుకు 20 లక్షల రూపాయలతో పాటు ఒక ప్రయాణం ఉచితంగా అందిస్తుందని, విద్యార్థులకు ఉపకార వేతనాలు, అడ్మిషన్ రుసుములు వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు అందిస్తున్న కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు జనవరి 1వ తేదీ నుండి కుట్టు మిషన్ల పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సహాయం చేయాలని, వారికి చేయూత అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై 29 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నగర అభివృద్ధి కొరకు 18 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. టి ఎమ్ ఐ డి సి నుండి అభివృద్ధి కొరకు 100 కోట్ల రూపాయలు మంజూరు చేసే అవకాశం ఉందని, చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. జైపూర్, భీమారం మండలాలలో అంబేద్కర్ భవన్, 25 లక్షల రూపాయలతో జగ్జీవన్ రామ్ భవన్, 25 లక్షల రూపాయలతో షెడ్యూల్డ్ తెగల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక మాఫియాను అరికట్టడం జరిగిందని, అధికారులు ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన పేదలకు ఇండ్లు నిర్మించేందుకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నామని తెలిపారు. సాండ్ బజార్ ద్వారా 2 వేల రూపాయలకు ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, సామాజిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే వేసవికాలంలో చెన్నూరు నియోజకవర్గంలో నీటి సమస్య లేకుండా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇప్పటివరకు 6 వేల ఇండ్లు బేస్మెంట్, 2 వేల 300 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు పూర్తయ్యాయని, స్లాబ్ లెవెల్ వరకు పూర్తి చేసిన లబ్ధిదారుల ఖాతాలో 4 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. 11 ఇండ్లు పూర్తి చేయబడి లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,ఇండ్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భూమి కలిగి ఉండి అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా అవసరాలు తీర్చేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో....

**ఆసిఫాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)** ప్రార్థనలు.. సందేశాలు... గీతాలతో గురువారం క్రిస్మస్ వేడుకలను చర్చిలలో, క్రైస్తవుల గృహాల్లో ఘనంగా జరుపుకున్నారు. కేక్‌లు కోసి సంబరాలు చేసుకున్నారు. హాపీ క్రిస్మస్, మేరీ క్రిస్మస్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బైబిల్‌ను పఠించారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను నిర్వహిం చారు. ఈ సంధర్భంగా జిల్లా కేంద్రంలో ప్రార్థన మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని సీఎస్ఐ. జన్కాపూర్ సెయింట్ మేరి, దశ్నాపూర్, రాజంపేట, ఎన్‌జీవోస్ కాలనీ, సందీప్‌నగర్ కాలనీలలో ఉన్న చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు.

**వాంకిడి మండలంలో...**

క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని వాంకిడి మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల చర్చిల్లో క్రిష్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని చర్చిలో వాంకిడి సర్పంచ్ సతీష్, వాంకిడి, జంబుల్‌ధరి ఉపసర్పంచ్‌లు దీపక్‌ముండే, విఠల్, వార్డు సభ్యులు కేక్‌కట్ చేశారు. ఆయా చర్చిల్లో ఫాస్టర్లు ప్రభాకర్, యేసుదాసు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు ఆరాధనలు, పాటలు, దేవుడి వాక్యాల ఆలాపనలతో ప్రార్థన మందిరాలు మార్మోగాయి. వివిద గ్రామాల్లోని చర్చిల్లో చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

**రెబ్బెన మండలంలో...**

క్రిస్మస్ వేడుకలను గురువారం రెబ్బెన మండలంలోని కార్మెల్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హిం చారు. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భరద్వాజ్, ఉపసర్పంచ్ వరలక్ష్మి, సింగిల్ విండో మాజీ వైస్ చేర్మన్ రంగు మహేష్, శ్రీధర్, ఫాదర్ రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

**సిర్పూర్(యు) మండలంలో...**

మండల కేంద్రంలో గల చర్చిలలో గురువారం క్రిస్మస్ పండుగను క్రిస్టియన్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెంతకోస్తు చర్చిలో పాస్టర్ రత్నకుమార్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు,సిర్పూర్(యు),జైనూర్ మండలం శివనూర్ సర్పంచ్‌లు ఆత్రం ఓంప్రకాష్, శ్రావణ్, నాయకులు, జిల్లేపల్లి శంకర్, ఆత్రం ఆనంద్‌రావు, కే ఆంధ్రయ్య, రంగస్వామి, ప్రెమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జూర్ మండలంలో...**

మండల కేంద్రంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు పెద్ద సిద్దాపూర్,చిన్న సిద్దాపూర్, ఎల్కపల్లి. మర్థిడి, లంబడిగూడ, తదితర గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్ సంధర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

**ౙకెరమెరి మండలంలో...**

క్రిస్మస్ వేడుకలను మండల కేంద్రంలో క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి పండుగ శుభ కాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్ ప్రేంకుమార్ తదితరులు పాల్గొన్నారు.







# బాసరలో వైభవంగా చిత్ర కవిత 'సౌరాభం' భాగాల ఆవిష్కరణ

**ముథోల్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన బాసరలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా పొద్దుటూరు ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, పరిశోధకుడు, కవి రచించిన చిత్ర కవిత 'సౌరాభం' మూడవ, నాలుగవ, ఐదవ భాగాలపుస్తక ఆవిష్కరించన మహెూత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారి సన్నిధిలో డార్మెట్ హాల్ లో కర్నూలు కు చెందిన కవి,పరిశోధక రత్న శ్రీమాన్ వైద్యం వెంకటే శ్వరాచార్యులు,సమస్య పృచ్ఛక చక్రవర్తి శ్రీమాన్ కంది శంకరయ్య, శ్రీమాన్ పూసపాటి కృష్ణ సూర్య కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పండితులు, సాహితీవేత్తలు, కవులు, కళాప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చిత్ర కవిత్వం ద్వారా సమాజానికి అందించిన భావ వైభవం, సాంస్కృతిక పరిమళం అందరినీ ఆకట్టుకుంది. కవి తన రచనల్లో ఆధ్యాత్మికత, ప్రకృతి సౌందర్యం, మానవ విలువలను సమన్వయపరిచి సమాజానికి చక్కటి సందేశాన్ని అందించారని వక్తలు ప్రశంసించారు. కార్యక్రమంలో



భాగంగా చిత్ర కవిత భాగాల ఆవిష్కరణ, కవి ప్రసంగం, సాహిత్య చర్చా వేదికలు నిర్వహించారు. బాసర వంటి పవిత్ర క్షేత్రంలో ఈ తరహా సాహిత్యోత్సవం జరగడం గర్వకారణమని పుస్తక రచయిత ప్రొద్దుటూరి అలంకారం వేంకట రమణ రాజు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా తెలుగు సాహిత్యానికి మరింత వెలుగు చేకూరిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంకు పరిశోధకర్త కర్నూలు శ్రీమాన్ వై ద్యం వెంకటేశ్వరాచార్యులు, సమస్య పృచ్ఛక చక్రవర్తి కంది శంకరయ్య, పూసపాటి కృష్ణ సూర్యకుమార్,డా భోచ్కర్ ఓం ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. రమణ రాజు గారు ఇదివరకు తెలుగు సాహిత్యం పై ప్రేమతో ఎన్నో గ్రంథాలు రాసి ఎందరోని చైతన్యవంతం చేశారని కొనియాడారు. తెలుగులో కందపద్యం పరిశోధన వ్యాసం చిత్ర కవిత పరిచయం అవగాహన పొడుపు కథలు ప్రహేళికలు సూక్తి సుధా మధురం ఏకాక్షర నిఘంటువు చమత్కార పద్యాలు సాహిత్య వినోదవీచికలు ,చిత్ర కవిత సౌరభం ఇలా అనేక కవితలు ఖండికలు రాసి ఎందరో మంది చే మన్నాలు పొందుతున్నారని గుర్తు చేశారు తెలుగు ఔన్నత్యాన్ని తెలుగు యొక్క గొప్పతనాన్ని ప్రపంచం కు చటాలన్న సదుద్దేశంతో పాటు సామాజిక సాంస్కృతిక సాంప్రదాయ విలువలతో పాటు తెలుగు భాషాగోప్పదన్నాని పెంపొందిచేందుకు ముందకెళ్తున్నారన్నారు. ఎన్నో రచనలు చేశారని కొనియాడారు ఇతను రచించిన చిత్ర కవిత సౌరాభం ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా రచయితకు అతిథిలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవులు కడారి దశరథ్ ,పీసర శ్రీనివాస్ గౌడ్ ,గంగుల చిన్నన్న, జాదవ్ పండలిక్ రావు, కొండూరు పోతన్న, బసవరాజు, అశోక్ కుమార్, అలాగే ఆంధ్రప్రదేశ్ లోని పొద్దుటూరు కవులు కళాకారులు అష్టవదానాలు పాల్గొన్నారు.



## కుభీర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కుభీర్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన కుభీర్‌లో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. క్రైస్తవులు గ్రామంలో ప్రధాన విధుల్లో ఎస్తూ భక్తి గీతల మధ్య భారీ ఈరెగింపులు నిర్వహించారు. చిన్న పెద్దఅంత కలసిఆడి పడుతూఉత్సవాంగ గడిపారు. అనంతరం ఎస్తూ క్రీస్తు మందిరంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి పరస్పరం ఒక్కరిఒక్కరు క్రిస్మస్ వేడుకల శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంజీవ్,జాన్, శ్యామ్లాల్ దేవిదాస్, మధు,రాజు, దీపు,సందీప్ తదితరులు ఉన్నారు.

## ఆనందోత్సాహాల నడుమ
## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఏసును స్తుతిస్తూ ప్రత్యేక ప్రార్థనలు
వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి



**ఆదిలాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఏసుక్రీస్తు జననాన్ని పురస్కరించు కుని క్రైస్తవులు ప్రీతీ పాత్రంగా భావించే క్రిస్మస్ పండుగను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలో పాటు పలు పట్టణంలోని ప్రధాన చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ పండగను భక్తి శ్రద్ధల నడుమ జరుపుకున్నారు. గురువారం ఉదయం నుండే క్రైస్తవులు ప్రార్థన మందిరాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరి నొకరు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ ట్రీల సెట్టింగ్‌లు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చర్చి ఫాదర్‌ల నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ యేసును వేడుకున్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా ప్రార్థన మందిరాలను విద్యుత్ కాంతులతో మిరుమిట్లు కొలిపేలా అందంగా అలంకరించారు. బుధవారం రాత్రి ఫాదర్ లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం భక్తి గీతాలను ఆలపిస్తూ పండగ వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. దీంతో చర్చ్ ప్రాంగణల వద్ద సందడి వాతావరనం నెలకొంది. నేరడిగొండలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాల మధ్య జరుపుకున్నారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. క్రైస్తవులతో కలిసి కేక్ కట్ చేసి, పండగ శుభాకాంక్షలు తెలియజే శారు. మాజీ మంత్రి జోగు రామన్న పట్టణంలోని పలు చర్చ్ లను సందర్శించారు.

## లోకేశ్వరం మండల
## సర్పంచుల కార్యవర్గం

**లోకేశ్వరం, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
సర్పంచులుగా ఎన్నికైన లోకేశ్వరం మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు తమ మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా కరిపే శోభారాణి శ్యామ్ సుందర్ గౌరవాధ్యక్షురాలిగా, కదం భుజంగరావు అధ్యక్షులుగా, నడిగే జయలలిత భోజన్న ప్రధాన కార్యదర్శిగా, గడ్డం బుచ్చన్న కార్యదర్శిగా, షాపురం రాణి రాజు కోశాధికారిగా, వెంకటేశులు మీడియా ఇన్చార్జిగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు.

# కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**ముథోల్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**



కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామ పంచాయతీలు అభివృద్ధి బాట పడుతున్నాయని ముథోల్ మండల సర్పంచ్‌ల ఎన్నికల ఇంచార్జీ మోహన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎన్నికైన సర్పంచులకు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులు విడుదల చేస్తుందన్నారు. గ్రామల అభివృద్ధి కే కేంద్ర ప్రభుత్వం ప్రాదన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధుల కోసం ఒత్తిడి తేవాలని సూచించారు. ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు సహకారం తో గ్రామల అభివృద్ధి కి బాటలు వేద్దాం అన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## మనుధర్మం వద్దు..
## భారత రాజ్యాంగం ముద్దు

**ఆదిలాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
మానవత్వం లేకుండా మనుషులను నాలుగు వర్ణాలుగా, తదనంతరం కులాలుగా విభజించి సమాజాన్ని ముందుకు పోనివ్వకుండా మనుధర్మ శాస్త్రం అడ్డుపడిందని కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేష్ ఆరోపించారు. గురువారం కేవీపీస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్రం ప్రతులను స్థానిక బాశెట్టి మాధవరావు స్మారక కేంద్రం ఎదుట ధగ్ధం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ మనుధర్మాన్ని దహనం చేశారన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి కుల వివక్షను నిషేదించిన ఆచారణలో మనుధర్మ శాస్త్రమే అమలు జరుగుతున్నదన్నారు. మనుషులు మానసికంగా భారత రాజ్యాంగం కన్న మనుధర్మ న్నే నమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు సైతం కులం, మతం పేరుతో ప్రజలను విడదీసే ప్రయ త్నం చేస్తున్నారన్నారు. నేటికీ సమాజంలో కులాన్నీ చూసి గౌరవించే సంప్రదాయం ఉండటం బాధాకరం అని పేర్కొన్నారు. మహిళలకు హక్కులను నిరాకరించిన మనుధర్మమే నేటికీపై చేయిగా చెలామణి అవు తున్నదన్నారు. పురుషాధిక్యత సమాజంలో మహిళలు రెండో తరగతి పౌరులుగా బ్రతుకుతున్నారని, దీనికి కారణం మనుధర్మ శాస్త్రమే అన్నారు. కేవీపీస్ రాజ్యాంగాన్ని గౌరవిస్తుందన్నారు.

# పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి




మూడో రోజుకు చేరిన విలేకరుల దీక్ష
విలేకరుల న్యాయ డిమాండ్‌లు పరిష్కరించాలి
పలు సంఘాలు, ప్రజాప్రతినిధుల మద్దతు

**నిర్మల్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు గురువారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు ఉద్యోగ సంఘాల నేతలైన వాహీద్ ఖాన్ ఇర్ఫానుద్దీన్ తెలంగాణ కళాకారుల సంఘం సభ్యులు అరిసెల రాజు కిరణ్ కుమార్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ బిజెపి పార్లమెంట్ బాధ్యులు భూమయ్య సుధాకర్ వివిధ సొసైటీల సభ్యులు మద్దతు తెలంగాణ ఉద్యమకారుడు కవి డాక్టర్ కృష్ణంరాజు డిటిఎఫ్ బాధ్యులు మద్దతు పలికి సంఘీభావం తెలిపారు విలేకరుల న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం శాంతి యుతంగా చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

# జన్నారంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**జన్నారం, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలో సేవదాస్ నగర్ లో ఓలినిసి ప్రేయర్ హౌస్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవడం జరిగింది. పాస్టర్ ఎం పురుషోత్తం అదే విధంగా సంఘ సభ్యులు అంతేకాకుండా మరి ముఖ్యఅతిథిగా జన్నారము సేవాదాస్ నగర్ సర్పంచ్ నందు నాయక్ పాల్గొనడం జరిగింది. సంఘ పెద్దలు అందరు కూడా పాల్గొనడం జరిగింది. మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ సంబరాలు అట్టహాసంగా సగయా. పండుగను పురస్కరించుకుని గురువారం క్రైస్తవులు ప్రధాన వీధుల్లో ఏసుప్రభు భక్తి గీతాల మధ్య భారీ ఊరేగింపులు నిర్వహించారు. చిన్నా పెద్ద అంతా కలిసి ఆడిపాడుతూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం ఇళ్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మండల వ్యాప్తంగా క్రిస్మస్ పండుగను క్రైస్తవులు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు. మండల కేంద్రంతో పాటు కలమడుగు, మందపల్లి, కిష్టాపూర్ తదితర గ్రామాల్లోని చర్చిలు కిక్కిరిసిపోయాయి. బుధవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. క్రీస్తు జన్మవృత్తాంతం, ఆయన చేసిన త్యాగాలను ఫాదర్లు వివరించారు. పల్లెల్లో ఎటు చూసినా పండుగ సందడి కనిపిస్తోంది. చిన్నాపెద్ద శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మహిళల మృతి

**కాగజ్‌నగర్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
అత్యాశలు లేని ఆ పేద కుటుంబం వైద్యం కోసం పొరుగు రాష్ట్రానికి వెళ్లింది. చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకుంటే అంతా బాగుంటుంది అనుకున్న ఆశలు మధ్యలోనే ఆవిరయ్యాయి. విధి వక్రీకరించి మృత్యువు కారు రూపంలో వచ్చి నలుగురు మహిళలను బలితీసుకుంది. బుధవారం అర్ధరాత్రి మహారాష్ట్ర సరిహద్దులో జరిగిన ఈ ఘోర ప్రమాదం కాగజ్‌నగర్ పట్టణంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కొమురం భీమ్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ జాకీర్ కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి వైద్యం నిమిత్తం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు వెళ్లారు. పనులు ముగించుకుని తిరుగు ప్రయాణమైన క్రమంలో దేవాడ సమీపంలోని బ్రిడ్జి వద్ద కారు ప్రమాదానికి గురైంది. అదుపుతప్పిన కారు బ్రిడ్జి పై నుండి కిందకు పడిపోవడంతో లోపల ఉన్నవారు సల్మా బేగం,





శబ్రీమ్, ఆఫ్జా బేగం, సహెర, తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ఈ ప్రమాదంలో మరణించిన వారు అందరూ మహిళలే కావడం గమనార్హం.

**ఆసుపత్రిలో మృత్యువుతో పోరాటం...**
ప్రమాదంలో గాయపడిన మరో ఇద్దరి పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంది. వారిని వెంటనే చంద్రపూర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు అక్కడ ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఒక్కసారిగా నలుగురు కుటుంబ సభ్యులు మరణించడంతో నిజాముద్దీన్ కాలనీలో రోదనలు మిన్నంటాయి. ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే జాకీర్ కుటుంబంలో జరిగిన ఈ ఘోర ప్రమాదం స్థానికులను కన్నీరు పెట్టిస్తోంది.



## రక్షకులే కాదు సంరక్షణ సైతం

### దుప్పట్లు పంపిణీ చేసిన ఎస్ఐ తహసినొద్దీన్

**దండేపల్లి, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
పోలీసులు రక్షకులే కాదు వృద్ధుల సంరక్షణ సైతం అని నిరూపించుకున్నారు. దండేపల్లి ఎస్ఐ తహసీనోద్దీన్ గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరిగిందన్నారు. వృద్ధులు ఇబ్బందులు పడకుండా తమ వంతు బాధ్యతగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. వృద్ధులు చలి తీవ్రతను తట్టుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు.



## బతుకంతాబాల్యమే పుస్తకావిష్కరణ

**నిర్మల్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
విశ్రాంత ఎంపీడీవో (నిర్మల్) చట్ల గజ్జారాం రచించిన 'బ్రతుకంతా బాల్యమే' అనే వచన కావ్యాన్ని ఈరోజు స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ప్రముఖ కవి రచయిత డా. అప్పాల చక్రధారి అధ్యక్షతన డాక్టర్ గోపు కిషన్ ఆవిష్కరించినారు. ముఖ్యఅతిథిగా డా. దామెర రాములు, విశిష్ట అతిథులుగా డా.కృష్ణంరాజు, డా. మురళీధర్, పత్తి శివప్రసాద్, ముని మడుగుల రాజారావు, మరియు కవులు కళాకారులు, బంధుమిత్రులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ కవి బొందిడి పురుషోత్తమరావు సవివరంగా పుస్తక సమీక్ష నిర్వహించారు. తెరవే అధ్యక్షులు డా.నేరెళ్ల హనుమంతు సభా సమన్వయకర్తగా సభను విజయవంతంగా నడిపించారు. ఈ పుస్తకం మనిషి జీవితంలోని ప్రతి కోణాన్ని స్పృశిస్తుందని, ఆదర్శవంతమైన జీవనం గడపడానికి దోహదపడు తుందని, సరళమైన సంస్కారవంతమైన భాషలో కవి చట్ల గజ్జారాం కవిత్వీకరించడం ప్రశంసనీయమని, ఇది ప్రచురితమైన అతని మూడవ కావ్యమని, ఇదివరకు 'కౌమారామృత శతకం' కిశోర గాంధీయం' అనే ప్రజా ఉపయోగకరమైన కావ్యాల్ని అందించినారని, ఇంకా ఎన్నో రచనలు రావాలని అప్పాల చక్రధారితోపాటు అనేక మంది కవులు కళాకారులు, వక్తలు కొనియాడారు.



# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి



## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ అన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కేరమేరి మండలం దేవాపూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ జాదవ్ అమోల్, ఉపసర్పంచ్ రాథోడ్ పూజ, బోలపాటర్ సర్పంచ్ రాథోడ్ పారుబాయి, ముకదాం గూడా గ్రామ సర్పంచ్ జాదవ్ విమలాబాయి , నార్నూర్ మండలం ఉమ్రి గ్రామ సర్పంచ్ జాదవ్ సంతోష్ శ్యామ్ నాయక్ ను కలిశారు. ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ నూతన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరించాలన్నారు.అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.డి. నిజాం, రాథోడ్ దేవిదాస్, జాదవ్ ప్రకాష్, ఉత్తమ్ పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఓటమి పాలైనా హామీ నెరవేర్చాడు



### ఆదర్శంగా నిలుస్తున్న వనిత సంతోష్ దంపతులు

**బెజ్జూర్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఎన్నికలవేళ నాయకులు, రాజకీయ పార్టీలు ఎన్నో హామీలు ఇచ్చి గెలుపొందిన తర్వాత వాటిని విస్మరించడం చూస్తున్న ఈ కాలంలో ఎన్నికల బరిలో ఓటమి చెందిన హామీని నిలబెట్టుకున్న సంఘటనతో అందరి మన్ననలు పొందుతున్నారు కడంబ సర్పంచ్ అభ్యర్థి దండిక వనిత. ఆసిఫాబాద్ జిల్లాలో మూడో విడతలో జరిగిన ఎన్నికల బరిలో కడంబా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా వనిత పోటీ చేసింది. ఈ క్రమంలో గ్రామంలోని రెండు కాలనీలలో తాగునీటి సమస్య ఉండడంతో తను గెలిచిన, ఓటమి చెందిన తాగునీటి సమస్య తీరుస్తానని ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చారు. అనివార్య కారణాలవల్ల వనిత ఓటమి చెందింది. అయినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం రెండు బోరింగ్‌ల నిర్మాణాన్ని గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. దీంతోపాటు ప్రచారంలో తనని గెలిపిస్తే గ్రామంలో ఆడపిల్ల పెళ్లికి 50 కేజీల బియ్యం, అబ్బాయి పెళ్లికి వెండి ఉంగరం ఇస్తానని సైతం ప్రచారం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని మర్చిపోకుండా బోరింగ్ వేయించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో పెద్ద పెద్ద నాయకులు వచ్చి హామీలు గుప్పించి గెలిచిన అనంతరం వాటిని పట్టించుకోని ఈ రోజుల్లో తను ఇచ్చిన హామీ ప్రకారం తాగునీటి సమస్యను పరిష్కరించడంతో ఇలాంటి నాయకులను ఎందుకు గెలిపించలేదని గ్రామంలో చర్చ జరుగుతుంది. సొంత డబ్బులతో సేవ చేయడం అభినందనీయమని గ్రామ ప్రజలు వనిత దంపతులను ప్రశంసిస్తున్నారు.



## మండల సర్పంచుల సంఘం అధ్యకుడిగా సాయినాథ్

### ప్రధాన కార్యదర్శిగా దేవేందర్

**కుభీర్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు కార్యవర్గాన్ని సమిష్టి ఆమోదంతో ఎన్నుకున్నారని సంఘం సలహాదారు సోనారి సర్పంచ్ ఎన్. నర్సింహా తెలిపారు. గురువారం కుభీర్‌లో జరిగిన సర్పంచుల సమావేశంలో కుభీర్ గ్రామ సర్పంచ్ సాయినాథ్ అధ్యక్షులుగా, ఫకీర్ నాయక్ తండా సర్పంచ్ క్రాంతి రాజ్ ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు. సర్పంచ్‌ల సంఘం కార్యవర్గానికి ప్రధాన కార్యదర్శిగా చాత సర్పంచ్ జాజుల దేవేందర్, కోశాధికారిగా చొండి గ్రామ సర్పంచ్ క్రాంతి తాయిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నర్సింహా వెల్లడించారు. ఈ సమావేశంలో కందూరి సాయినాథ్ మాట్లాడుతూ.. సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ అన్ని గ్రామాల అభివృద్ధికి పాటు పడతానని ఆయన పేర్కొన్నారు. మండలంలోని 42 మంది సర్పంచులకు గాను 22 మంది సర్పంచులు హాజరయ్యారని సాయినాథ్ తెలిపారు. అనంతరం.. మార్కెట్ కమిటీ చైర్మన్ గోనే కళ్యాణ్, మాజీ జెడ్పిటిసి శంకర్ చౌహాన్, పలువురు మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సత్కరించారు. నిన్న బీజేపీ సర్పంచులు, నేడు కాంగ్రెస్ సర్పంచులు పోటాపోటీగా సర్పంచ్‌ల మండల సంఘాలను ఏర్పాటు చేసుకోవడంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారైంది.

## రూ.90 కోట్లతో ఇంటింటికి తాగునీరు

**మందమర్రి, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
అమృత పథకంలో భాగంగా మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో రూ.90 కోట్లతో ఇంటింటికి తాగునీరు అందించేందుకు పనులు కొనసాగుతున్నాయని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో రూ.18 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎస్ఐ చర్చిలో క్రైస్తవ సోదరులను కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సోలార్ విద్యుత్ సరఫరాకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చెన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు.

# ఆకు కూరలతో.. ఆరోగ్యం!

పచ్చని ఆకుకూరలు చూడటానికి ఎంతో ముచ్చటగొలుపుతాయి.. వీటిని కూరల్లో ఆరగిస్తే కూడా మానవ శరీరానికి ఎన్నో పోషకాలను అందిస్తాయి.. విటమిన్ల లోపం ఉన్న పిల్లలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారు, గర్భిణులు ఇలా అందరూ ప్రతి రోజూ తాము తీసుకునే భోజనంలో ఆకు కూరగలను ఉండేలా చూసుకుంటే ఎంతో మేలు చేస్తాయంటున్నారు వైద్యులు.. ఏ ఆకు కూరలు ఎంత వరకు ఉపయోగ పడుతాయో తెలుసుకుందామా..!



## రోగ నిరోధక శక్తి పెంచే ఔషధాలు



### కరివేపకు..

సాధారణంగా వంటకాలలో వినియోగించే కరివేపాకు వల్ల మానవ శరీరానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా క్యాన్సర్ నివారకంగా ఉపయోగపడుతుంది. మలబద్ధక సమస్యతో ఇబ్బందులు పడుతున్నవారికి కరివేపాకు మంచి ఔషధంగా పనిచేస్తుంది. శరీరంలో ప్రముఖ అవయవమైన కాలేయాన్ని ఉత్తేజపరచడంలో కరివేపాకు ముఖ్యపాత్ర పోషిస్తుంది. కరివేపాకును పొడిగా చేసుకుని మనం తినే ఆహారంలో తీసుకుంటే రక్తపోటును అదుపు చేసుకోవచ్చు.



### పాలకూర..

పాలకూర, తోటకూర, పుంటికూర వంటి ఆకు కూరల్లో పుష్కలంగా అన్ని రకాల బీ కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. ఈ ఆకు కూరలు ముఖ్యంగా చర్మవ్యాధుల నిరోధానికి, రక్తహీనత కాకుండా తోడ్పడతాయి. అదేవిధంగా పలు ఆకు కూరలు తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.





### కొత్తమీర..

సర్వసాధారణంగా ప్రతి వంటకంలో వినియోగించే కొత్తిమీర మనిషి ఆహారరుచిని పెంచేందుకు ఉపయోగపడుతుంది. కొత్తిమీరను ఉపయోగించి చేసే కూరగాయ వంటకాలు నోటికి రుచిని కలిగిస్తాయి. అదేవిధంగా విరేచనాలతో బాధపడేవారు కొత్తిమీరను తింటే ఉపయోగంగా ఉంటుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో కొత్తిమీర ప్రముఖపాత్ర పోషిస్తుంది.



### చేమకూర..

చేమకూర శరీరంలోని ఎటువంటి రాయినైనా కరిగించే గుణం ఉంటుంది. కిడ్నీ వ్యాధి ఉన్నవారు చేమకూర లేదా చామగడ్డతో తయారు చేసిన వంటకాలను అధిక మొత్తంలో తీసుకుంటే మంచిది. మూలవ్యాధికి ఈ కూర మంచి విరుగుడు. తరుచూ వాడితే మూల వ్యాధిని నివారించవచ్చును.



### పొన్నగంటి కూర..

పొన్నగంటి కూర గ్రామీణ ప్రాంతాల చేలో విరివిగా లభిస్తుంది. అన్ని ఆకు కూరల్లోకెల్ల ఇందులో అధిక విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా కంటిచూపును మెరుగు పరుస్తుంది. శరీరానికి చలువనిస్తుంది. కడుపులో చేరిన తలవెంట్రుకలను సైతం నశింపజేస్తుంది. దీన్ని పొడికూర, పప్పు, వేపుడు మాదిరిగా వివిధ రకాలుగా వండి ఆరగించొచ్చు.

### చింతచిగురు..

చింత చిగురు ఇష్టపడని వారంటూ ఉండరు. చింత చిగురుతో తయారు చేసిన మాంసం, చికెన్ వంటకాలు భలే రుచిగా ఉంటాయి. చింత చిగురులో విటమిన్-సీ అధికంగా ఉంటుంది. కాబట్టి రక్తశుద్ధితో పాటు కాలేయానికి పుష్టినిస్తుంది. అంతే కాకుండా పైత్యం, వికారాలు, మచ్చలను కూడా నివారిస్తుంది. ఉదయం అరకప్పు చింత చిగురు రసం తాగితే పచ్చకామెర్లు మాయం అవుతాయి. అలాగే లాలాజల గ్రంధిని ఉత్తేజపరుస్తుంది. నోటికి రుచిని అందిస్తుంది.





### పుదీన..

పుదీన సుగంధభరితమైంది. దీన్ని భుజించడం వల్ల మెదడుకు చురుకుదనంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. పుదీన ఆకులను స్నానపు నీటిలో కలిపి స్నానం చేస్తే రక్త ప్రసరణ మెరుగుప డుతుంది. పడిగడుపున పుదీన ఆకును ఆరగిస్తే గ్యాస్ సమస్యను నివారిస్తుంది. పుదీన రసంతో గొంతు నొప్పి, తలనొప్పి తగ్గుతుంది.

### ముల్లంగి ఆకు..




ముల్లంగి అనేది ఆకు కూరకన్నా దుంపగా అధిక ప్రాధాన్యం పొందింది. ముల్లంగి ఆకును కూడా కూరగా వండుకుని తినవచ్చనేది మన ప్రాంతంలో అంతగా ప్రాచుర్యంలో లేదు. ముల్లంగి సర్వరోగ నివారణిగా పేర్కొంటారు. ముల్లంగి తినడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి రోగాలభారిన పడకుండా ఆరోగ్యంగా ఉండగలం. విరేచనాలకు విరుగుడులా పనిచేస్తుంది. శరీర గాయాలకు మందుగా కూడా పనిచేస్తుంది.



### మెంతికూర..

మెంతికూర రక్తపోటుకు దివ్య ఔషధం, రక్తపోటు వ్యాధి ఉన్న వారు ఎక్కువగా మెంతి కూరను తీసుకోవాలని వైద్యులు సలహాలనిస్తున్నారు. ఇది రక్తపోటును స్థిరంగా ఉంచుతుంది. ముల్లంగి, మెంతి కూర రెండు రంగరించి సేవిస్తే మూత్రాశ యంలోని రాళ్లు సైతం కరిగిపోతాయి. డుతుంది. పడిగడుపున పుదీన ఆకును ఆరగిస్తే గ్యాస్ సమస్యను నివారిస్తుంది. పుదీన రసంతో గొంతు నొప్పి, తలనొప్పి తగ్గుతుంది.

# జైలర్ 2'లో షారుక్ ఖాన్..



రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన చిత్రం 'జైలర్' బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకున్న ఈ సినిమా ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ఇప్పుడొస్తున్న సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి రెట్టింపు చేశారు.'జైలర్'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కూడా ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'జైలర్ 2' భారీ స్థాయిలో రానుందన్నారు. ఇందులో మోహన్‌లాల్, షారుక్ ఖాన్, రమ్యకృష్ణ, శివరాజ్‌కుమార్‌లు అతిథిపాత్రల్లో కనిపించనున్నట్లు తెలిపారు. దీంతో షారుక్ ఇందులో ఉన్నట్లు ఎన్నోరోజుల నుంచి వస్తోన్న వార్తలకు బలం చేకూరినట్లైంది.తన పాత్ర గురించి ఇటీవల శివరాజ్‌కుమార్ కూడా మాట్లాడారు. "మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుంది. పార్ట్2లో నా పాత్ర నిడివి మొదటి భాగంతో పోలిస్తే ఎక్కువ. కొన్నిరోజులు షూటింగ్‌కు కూడా హాజరయ్యాను. జనవరిలో మిగిలిన షూటింగ్ పూర్తి చేస్తాను" అని చెప్పారు. వచ్చే ఏడాది జూన్ 12న 'జైలర్ 2'ను విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

# అందరికీ ఇదే నా విజ్ఞప్తి..



టాలీవుడ్ నటి అనసూయ మరో పోస్ట్ చేసింది. ఇప్పటికే శివాజీ కామెంట్స్‌కు కౌంటరిచ్చిన అనసూయ తాజాగా ట్వీట్ చేసింది. ఇది కేవలం మహిళల గురించి మాత్రమే కాదని తెలిపింది. పాత తరాలు నేర్చుకున్నవి, అలవాటుపడ్డ ఆలోచనలు మనం తప్పనిసరిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొంది. కొంతమంది పురుషులు, మహిళలు కూడా నా వయసును ఉపయోగించి నన్ను తక్కువగా చూపించడానికి ప్రయత్నిస్తున్నారని వెల్లడించింది. అనసూయ తన ట్వీట్‌లో రాస్తూ..' కొంతమంది పురుషులు, మహిళలు కూడా.. నా వయసును ఉపయోగించి నన్ను తక్కువగా చూపించడానికి.. నన్ను చిన్నగా భావింపజేయడానికి ప్రయత్నిస్తున్నారు.. ఈ విధమైన ఆలోచన కలిగిన వారు ఎక్కువగా ప్రగతిశీల మహిళలను లక్ష్యంగా చేసుకుంటారు.. ఇది మహిళలపై నియంత్రణ కోల్పోతామన్న భయం వల్ల.. అలాగే బలహీనమైన పితృస్వామ్య అహంకారాన్ని పోషించుకోవాలనే ఉద్దేశంతో జరుగుతుంది. ఇది అందరి పురుషుల గురించీ లేదా అందరి మహిళల గురించీ కాదు.. కానీ నేను పురుషులు.. మహిళలు.. అందరికీ విన్నపం చేస్తున్నాను.. దయచేసి విస్తృతంగా ఆలోచించండి.. పాత తరాలు నేర్చుకున్నవి లేదా అలవాటుపడ్డ ఆలోచనలు మనం తప్పనిసరిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం లేదని' తెలిపింది. ఇప్పుడున్న సమాజంలో మనం మార్పును ఎంచుకోవచ్చు.. మన గౌరవాన్ని.. మన స్వేచ్ఛను కాపాడుకోవచ్చని తెలిపింది. ఒకరికొకరం శక్తినివ్వాలి.. మద్దతుగా నిలవాలి.. మన విలువ మన ఎంపికల నుంచే వస్తుంది.. మరే దానితో కాదని హితవు పలికింది. అంతేకాకుండా కొంతమంది మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.. మీ పని బాధ్యతతో చేయాలి.. ఈ విధమైన మహిమాపరచడం (గ్లోరిఫికేషన్) సమంజసం కాదని ట్వీట్‌లో రాసుకొచ్చింది.

# బాంబ్ పేల్చిన ప్రగ్యా జైస్వాల్..



ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు ఎక్కువగా తోటి నటీనటుల బర్తడే పార్టీలకు, పెళ్లిళ్లకు, ఇతర ఈవెంట్లకు హాజరవుతూ ఆ ఈవెంట్లలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తున్న విషయం తెలిసిందే. అక్కడ తమ దుస్తులతోనే కాదు తమ అందాలతో కూడా అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఆ ఈవెంట్ కే కొత్త అందాన్ని తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఒక బర్తడే పార్టీలో సందడి చేసిన బాలయ్య బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ ఊహించని రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అటు సెలబ్రిటీలను కూడా తన అందంతో మెస్మరైజ్ చేసింది.అసలు విషయంలోకి వెళ్తే.. రకుల్ ప్రీత్ సింగ్ భర్త ప్రముఖ నిర్మాత, నటుడు అయినా జాకీభగ్నానీ పుట్టినరోజు వేడుకలు ఇటీవల ఘనంగా జరిగాయి. ముఖ్యంగా పలువురు సెలబ్రిటీలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు జాకీ భగ్నానీ.అలా బర్తడే వేడుకకు హాజరైన ప్రగ్యా జైస్వాల్ తన అందంతో అందరిని ఒక్కసారిగా మెస్మరైజ్ చేసింది. పింక్ కలర్ మినీ షాట్ ధరించిన ఈమె.. పాపారాజీల ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. ఈమె అందాలను చూసిన అభిమానులు ప్రగ్యా అందాలతో హాట్ బాంబు పేల్చింది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే తన గ్లామర్ తోనే అందర్నీ కట్టి పడేసింది ఈ ముద్దుగుమ్మ.ప్రగ్యా జైస్వాల్ విషయానికి వస్తే.. 2014లో తమిళ్ చిత్రం విరాట్టు ద్వారా నటన రంగంలోకి అడుగు పెట్టిన ఈమె.. ఆ తర్వాత 2015లో తెలుగు పీరియాడికల్ డ్రామా కంచె సినిమాతో మొదటి విజయాన్ని సొంతం చేసుకుంది.. మెగా హీరో ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన ఈ సినిమాకి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఇందులో ప్రగ్య కట్టు బొట్టుతో అందరి దృష్టిని విపరీతంగా ఆకట్టుకుంది. ఇందులో అత్యుత్తమ నటన కనబరిచినందుకు గాను ఉత్తమ నూతన నటి విభాగంలో గద్దర్ అవార్డును దక్కించుకుంది. అలాగే సౌత్ ఫిలింఫేర్ అవార్డు కూడా లభించింది.తెలుగులో మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. అటు హిందీ రంగ ప్రవేశం చేసింది. అక్కడ టిటూ ఎంబీఏ అనే సినిమాతో బాలీవుడ్ రంగ ప్రవేశం చేసింది.

# ట్రాక్‌లోకి దే'వర' 2



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ఇప్పుడు పలు భారీ సినిమాల లైనప్ ని సెట్ చేసుకున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రాల్లో దర్శకుడు కొరటాల శివతో చేయాల్సి ఉన్న అవైటెడ్ సీక్వెల్ చిత్రం దేవర 2 కూడా ఒకటి. పార్ట్ 1 మంచి సక్సెస్ సాధించగా పార్ట్ 2 కోసం అభిమానులు ఎదుర్కొ చూసారు. మరి ఈ సినిమా కోసం చూస్తున్న ఫ్యాన్స్ కి మధ్యలో కొంచెం గందరగోళం వాతావరణం కూడా నెలకొంది. ఇలా సీక్వెల్ ఉంది లేదు అంటూనే కొంత కాలం గడిచాక తర్వాత దాదాపు సినిమా లేదనే టాక్ స్థిరపడిపోయింది. కానీ లేటెస్ట్ గా మళ్ళీ మారిన సమీకరణాలుతో దేవర 2 మళ్ళీ ట్రాక్ లోకి వచ్చినట్టుగా కొత్త ట్విస్ట్ వినిపిస్తుంది. ఈసారి కొరటాల ప్రిపేర్ చేసిన వెర్షన్ తారక్ కి నచ్చినట్టే రూమర్స్ వినిపిస్తున్నాయి. దీనితో మళ్ళీ ట్విస్ట్ ఇస్తూ దేవర ఆగమనం గ్యారెంటీ అన్నట్టే ఇప్పుడు వినికిడి. సో ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది అధికారిక ప్రకటన వస్తే కానీ ఓ క్లారిటీ రాదు.

# కథా చర్చలు షురూ




అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ - తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్ కలయికలో సినిమా ఎప్పట్నుంచో ప్రచారంలో ఉంది. ఈ ప్రాజెక్ట్‌పై నిర్ణయం త్వరలోనే వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవలే అమెరికా నుంచి తిరిగొచ్చిన అల్లు అర్జున్‌ను దర్శకుడు లోకేశ్ కనగరాజ్ హైదరాబాద్‌లో కలిసి కథని వినిపించారు. ఇంకొన్ని చర్చల తర్వాత ఈ ప్రాజెక్ట్‌పై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశాలున్నాయి. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. వచ్చే ఏడాది ప్రథమార్థంలో ఆ సినిమా పూర్తయ్యే అవకాశాలున్నాయి. ఆ వెంటనే కొత్త చిత్రాన్ని మొదలు పెట్టాలనేది అల్లు అర్జున్ ప్రణాళిక. కథా చర్చలు విజయవంతమైతే లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ సినిమా వచ్చే ఏడాది పట్టాలెక్కే అవకాశాలున్నాయి.అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ పురాణాల ఆధారంగా సిద్ధం చేసిన కథలోనూ అల్లు అర్జున్ నటించే అవకాశాలున్నట్టు సమాచారం. మొదట ఈ కలయికలోనే సినిమా ఖరారైంది. అయితే ఆ తర్వాత అనూహ్యంగా ఎన్టీఆర్ పేరు తెరపైకొచ్చింది. కానీ ఇప్పుడు మళ్లీ ఆ కథ అల్లు అర్జున్‌తోనే చేయనున్నట్టు సమాచారం. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. కార్తికేయుడి కథతో ఈ చిత్రం రూపొందనున్నట్టు తెలుస్తోంది.

Special story

# అవసరంలేని మందులు..

# అర్హతలేని వైద్యం..!




- గ్రామాల్లో ఆర్ఎంపీల ఇష్టారాజ్యం ■ అశాస్త్రీయ వైద్యంతో ప్రాణాలు హరీ
- గ్రామాల్లో డాక్టర్లుగా చెలామణి అవుతున్న పీఎంపీలు, ఆర్ఎంపీలు
- ధనార్జనే ధ్యేయంగా రోగుల ప్రాణాలతో చెలగాటం
- రోగులకు ఎక్కువ డోసు మందులిస్తూ ప్రాణాలను హరిస్తున్న వైనం
- ధనార్జనే ధ్యేయంగా విచ్చల విడిగా యాంటి బయాటిక్స్, స్టెరాయిడ్స్
- ఉమ్మడి జిల్లాలో ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు వైద్యులు
- అడ్డగోలుగా ఆసుపత్రులకు అనుమతులు జారీ
- వ్యాపార కేంద్రాలుగా మారిన ఆర్ఎంపీ డాక్టర్ల వైద్యశాలలు

ఉమ్మడి జిల్లాలో వైద్యం విచ్చలవిడిగా మారింది. అర్హతలు లేకున్నా వైద్య చికిత్సలు చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. తెలిసీ తెలియని వైద్యం చేస్తూ స్థానిక డాక్టర్లు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం అనుమానాలకు దారి తీస్తోంది. ఎంబీబీఎస్ అర్హతలతో ఏకంగా మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులు నడిపేవారు కొందరైతే...తాను చదువుకున్న డిగ్రీని కాదని, మరో విభాగంలో చికిత్స అందిస్తున్న వారు మరికొందరు ఉన్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు మోతాదుకు మించి రోగులకు మందులు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. రోగి త్వరగా కోలుకోవడానికి చికిత్స పద్ధతులకు విరుద్ధంగా ఓవర్ డోస్ ఇస్తున్నారు.. యాంటీబయాటిక్స్‌తో పాట ఏకంగా స్టెరాయిడ్స్ ఇస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో మూత్ర పిండాలు, ఊపిరితిత్తుల సమస్యలు ఎదురవుతున్నాయని, ఇటీవల కాలంలో ఈ తరహా వ్యాధి గ్రస్థుల సంఖ్య పెరుగుతున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు.. ఈ వ్యవహారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. ప్రాథమిక చికిత్స కేంద్రాలుగా ఉండాల్సిన చోట బెడ్లు, మెడికల్ ల్యాబ్‌లతో పాటు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లో వారి వ్యాపారాన్ని మూడు పూవులు.. ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

పల్లె ప్రజల అమాయకత్వాన్ని ఆర్ఎంపీలు ఆసరాగా తీసుకుంటున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీ, పీఎంపీలు అలోపతి వైద్యం చదివిన ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఎక్కువగా వైద్యం చేసేస్తున్నారు. ఇలా చేయడం నేరమని తెలిసినప్పటికీ.. ఏమవుతుందిలే అనే ధీమాతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వీరి ఆగడాలను కట్టడి చేయాల్సిన ఆరోగ్య శాఖ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా గ్రామాల్లో జ్వరం, దగ్గు వస్తే స్థానికంగా ఉండే ఆర్ఎంపీలు, పీఎంపీలను ఆశ్రయిస్తుంటారు. కానీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీలు, పీఎంపీల దగ్గర ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఎక్కువగా పేషెంట్లు కనిపిస్తుంటారు.

## వరుస మరణాలతో కలకలం..?

తూర్పు మంచిర్యాల జిల్లాలో ఆర్ఎంపీ వైద్యుల అశాస్త్రీయ వైద్యం వల్ల ఇద్దరు మరణించారనే ప్రచారం జరుగుతోంది. లక్షెట్టిపేటలో పది రోజుల క్రితం ఓ యువకుడు జ్వరం వచ్చిందని ఆర్ఎంపీ దగ్గరకు వెళితే ఇంజక్షన్ ఇవ్వగా.. అది వికటించడంతో బ్రెయిన్ డెడ్ అయ్యింది. దీంతో మంచిర్యాల, హైదరాబాద్‌లో చికిత్స తీసుకుని పరిస్థితి విషమించి వారం క్రితం చనిపోయాడు. ప్రస్తుతం అదే తరహాలో నస్పూర్‌లో ఓ పీఎంపీ వైద్యం వికటించి ఓ వివాహిత ప్రాణాలు కోల్పోయింది. బాధిత కుటుంబం, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీలోని నాగార్జున కాలనీకి చెందిన ఓ యువతి రెండు రోజులుగా జ్వరం రావడంతో స్థానికంగా ఉండే ఓ పీఎంపీ వద్దకు వెళ్లినట్లు చెబుతున్నారు.
సదరు పీఎంపీ పీసీఎం



- గ్రామాల్లో ఆర్ఎంపీల ఇష్టారాజ్యం.. ■ అశాస్త్రీయ వైద్యంతో ప్రాణాలు హరీ!
- గ్రామాల్లో డాక్టర్లుగా చెలామణి అవుతున్న పీఎంపీలు, ఆర్ఎంపీలు..
- ధనార్జనే ధ్యేయంగా ప్రాణాలతో చెలగాటం ■ ఎక్కువ డోసు మందులిస్తూ ప్రాణాలను హరిస్తున్న వైనం
- ఉమ్మడి జిల్లాలో ధనార్జనే ధ్యేయంగా విచ్చల విడిగా యాంటి బయాటిక్స్, స్టెరాయిడ్స్
- జిల్లాలో విచ్చలవిడిగా వైద్య సేవలు ■ ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు వైద్యులు
- అడ్డగోలుగా ఆసుపత్రులకు అనుమతులు జారీ ■ వ్యాపార కేంద్రాలుగా మారిన ఆర్ఎంపీ డాక్టర్ల వైద్యశాలలు



(పారసిటమల్) ఇంజక్షన్ వేయడంతో పాటు, మరో ఇంజక్షన్ వేయడంతో చలితో ఇబ్బంది పడింది. అంతలోనే వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో ఆమె భర్త మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారని తెలిసింది. పరీక్షలు చేసిన వైద్యులు పరిస్థితి విషమించిందని కరీంనగర్ తీసుకెళ్లమని సూచించారు. అక్కడి వైద్యులు తాము వైద్యం చేయలేమని, హైదరాబాద్‌కు తీసుకెళ్లమని తెలిపారు. అక్కడ వైద్య పరీక్షలు చేయగా బ్రెయిన్ డెడ్ అయ్యిందని డాక్టర్లు వివాహిత కుటుంబ సభ్యులకు తెలిపారు. రెండు వరస ఘటనలతో ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఆర్ఎంపీ వైద్యులు ఇష్టారాజ్యంగా చేస్తున్న అశాస్త్రీయ వైద్యం కారణంగా ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సైతం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## పశ్చిమ జిల్లాలోనూ అడ్డగోలు దందా..

ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు పశ్చిమ ప్రాంతంలోని నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల్లోనూ అడ్డగోలుగా ప్రాక్టీస్ చేస్తున్నారు. గ్రామాల్లో మామూలు జ్వరం వచ్చిన బాధితులకు వెంటనే ఫీవర్ ఇంజక్షన్‌తో పాటు పెయిన్ కిల్లర్ ఇంజక్షన్, మరో స్టెరాయిడ్ ఇంజక్షన్ ఇచ్చేస్తున్నారు. ఇది పూర్తిగా అశాస్త్రీయ విధానం అని తెలిసినప్పటికీ ఆర్ఎంపీ వైద్యులు ఇవేమీ పట్టించుకోకుండా వైద్యం చేస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో నయం కావాల్సిన జ్వరం మరిన్ని సైడ్ ఎఫెక్ట్స్‌తో కొత్త రోగాలకు దారితీసి పట్టణ ప్రాంతాల్లోని ఆసుపత్రులకు తరలించే పరిస్థితులు తలెత్తుతున్నాయి. దీంతో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఏవైనా సంఘటనలు జరిగిన సమయంలో హడావిడి చేస్తున్న అధికారులు తరువా ఆ వ్యవహారంపై కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో గ్రామాల్లో ఆర్ఎంపీల దందా అడ్డూఅదుపు లేకుండా పోతోంది.

## విచ్చలవిడిగా అనుమతులు...

రాష్ట్రంలో వైద్య విద్యలో ఎంబీబీఎస్‌తోపాటు ప్రత్యేక విభాగాల్లో పీజీ చేసిన వారికి ఆసుపత్రులు ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఆ ధ్రువీకరణ పత్రం ఉంటేనే వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు ఇవ్వాలనే నిబంధన ఉంది. అంతేగాకుండా ప్రతి ఐదేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ అనుమతులను రెన్యూవల్ కూడా చేసుకోవలసి ఉంటుంది. అయితే ఇవేమీ పట్టని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రైవేటు ఆసుపత్రులకు విచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేస్తోందన్న అపవాదు ఉంది. అర్హత సర్టిఫికేట్లను పూర్తిగా పరిశీలించకుండానే అనుమతులు మంజూరు కావడంతో కొందరు వైద్యులది ఆడిందే ఆటగా తయారైంది. ఇదే తరహాలో జిల్లా కేంద్రంలోని ఐబీ సమీపంలోగల ఓ ప్రముఖ వైద్యుడు నడుపుతున్న ఆసుపత్రికి వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు జారీ చేసింది. అదికూడా సదరు వైద్యుడు చేసిన డిగ్రీ ఒకటైతే... మరో విభాగంలో చికిత్సకు అనుమతులు జారీ చేయడం కొసమెరుపు. ఆసుపత్రుల కేటాగిరీని బట్టి వివిధ రకాల ధరలు నిర్ణయించి, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ చేసేందుకు వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఐబీ సమీపంలోగల అర్హతలేని వైద్యుడికి కూడా అనుమతులు మంజూరైనట్లు తెలుస్తోంది.

## జిల్లా కలెక్టర్ హెచ్చరించినా..

తూర్పు ప్రాంతానికి చెందిన జిల్లాలోని 100 మంది ప్రాక్టీషనర్స్ వెళ్లి అక్కడి కలెక్టర్‌ను కలిశారు. టీజీఎంసీ దాడుల గురించి చెప్పుకున్నారు. గ్రామాల్లో తాము లేకపోతే ఆరోగ్య సమస్యలు విపరీతంగా తలెత్తి ప్రజారోగ్యానికి ఆటంకం కలుగుతుందని వివరించే ప్రయత్నం చేశారు. అయితే, అర్హత లేని వారు వైద్యం చేయకూడదని కలెక్టర్ చెప్పగా.. తమకు సంవత్సరాల తరబడి అనుభవం ఉందని ఆర్ఎంపీ వైద్యులు చెప్పినట్లు సమాచారం. వెంటనే ఆ కలెక్టర్ తన కార్యాలయంలో పని చేస్తున్న ఓ ఆఫీస్ సబార్డినేట్‌ను పిలిచి మీ సర్వీస్ ఎంతో చెప్పండి అని కోరగా తనకు 30 ఏళ్ల అనుభవం ఉందని చెప్పినట్లు తెలిసింది. వెంటనే ఆ కలెక్టర్ ఆర్ఎంపీ వైద్యులతో మాట్లాడుతూ.. 30 ఏళ్ల అనుభవం ఉన్న ఆఫీస్ సబార్డినేట్ కలెక్టర్ కాలేదు కదా అని ముక్తసరిగా సమాధానం ఇవ్వడంతో ఆర్ఎంపీ వైద్యులు తెల్లముఖం వేసినట్లుగా చెబుతున్నారు. ఇలాంటి గట్టి హెచ్చరిక చేసినప్పటికీ ఉమ్మడి జిల్లాలోని ఆర్ఎంపీ, పీఎంపీ వైద్య విధానంలో మార్పు రాకపోవడంపై భిన్న రకాల అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో పాటు వీరికి కొంత మంది కార్పొరేట్ ఆస్పత్రుల యజమానులతో సంబంధాలు ఉండడం ప్రధాన కారణంగా చెప్పవచ్చు.







# జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

**డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్**
**జిల్లాలో తొలిసారి డీసీసీ కార్యాలయం ప్రారంభం**
**హాజరైన మాజీ ఎంపీ సోయం, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఆదిలాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంను ఎట్టకేలకు పార్టీ శ్రేణులు ప్రారంభించారు. గత కొన్నాళ్లుగా పార్టీ నేతల ఇండ్లే డీసీసీ కార్యాలయాలు కొనసాగిన తరుణంలో ఇటీవల నూతన డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ నరేష్ జాదవ్‌లో నూతన డీసీసీ కార్యాలయాన్ని ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జిల్లాలో తొలిసారిగా డీసీసీ కార్యాలయాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్, ఇతర పార్టీ శ్రేణులతో కలిసి డీసీసీ అధ్యక్షుడు నూతన కార్యాలయాన్ని లాంచనంగా ప్రారంభించారు. ముందుగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూజలు చేసిన, పార్టీ జెండాను ఆవిష్కరించి, వందేమాతర గేయాన్ని ఆలపించారు. అంతరం నూతన అధ్యక్షుడు నరేష్ యాదవ్ తన అధ్యక్ష పదవిని అలంకరించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులనుద్దేశించి డీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. అంతర్గత విభేదాలకు తావివ్వకుండా పార్టీ బలోపేతం దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రతి కార్యకర్తకు అన్ని విధాలా అండగా ఉంటూ సమస్యలను తెలుసుకుంటామని స్పష్టం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కనబరిచిన దూకుడును రానున్న ఎన్నికల్లోనూ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపూరావు, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, నాయకులు ఆడే గజేందర్, గంద్రత్ సుజాత, అడ్డి భోజా రెడ్డి, దామోదర్ రెడ్డి, సాజిద్ ఖాన్, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ రెడ్డి,గణేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలి

**జైనూర్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలని సిద్దేశ్వర్ సంస్థాన్ చైర్మన్ ఇంగ్లే కేశవ్‌రావ్ అన్నారు. మండలంలోని పట్నాపూర్‌లో గురువారం పరమ హంస సద్గురు పులాజీబాబ సమాధి మహెూత్సం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పులాజీబాబా ధ్యాన మార్గంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎంతో మార్పు వస్తుందని అన్నారు. అనేక మంది మాంసం, మద్యపానానికి దూరం అయ్యారని అన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యాన సాధన చేయాలని దీంతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ మాట్లాడుతూ పులాజీబాబా అందరికి ఆదర్శమని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తు అభివృద్ధికి బాట వేయాలని కోరారు. పట్నాపూర్ ప్రాంతంలో ధ్యాన సాధన పాఠశాల మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. బీజేపీ ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధర్‌రావ్ మాట్లాడుతూ పట్నాపూర్‌లో పులాజీబాబా సమాధి మహెూత్సం వేడుకలకు తాను హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాంనాయక్ మాట్లాడుతూ పట్నాపూర్ పరిసర ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. సిర్పూర్(యు) మండల కేంద్రంలోని సిద్దేశ్వర్ సంస్థాన్ పూలాజీబాబా ధ్యాన కేంద్రంలో గురువారం పూలాజీ బాబా వర్ధంతిని ధ్యాన కేంద్రం కమిటి సభ్యులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలాజీ బాబా జెండాను భక్తులు ఆవిష్కరించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, ఎస్సై రామకృష్ణా మాట్లాడుతూ పూలాజీ బాబా ఆధ్యాత్మిక బోధనలు ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు.



# పదేళ్లలో ప్రజలకు కేసీఆర్ చేసింది శూన్యం



**మరో పదేళ్లు కాంగ్రెస్ పాలనే ఉంటుంది**
**మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మందమర్రి, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
మాజీ సీఎం కేసీ ఆర్ పదేళ్ల పాలనలో పదవి ఎంజాయ్ చేశారే తప్ప ప్రజలకు చేసింది శూన్యమని రాష్ట్ర కార్మిక ఉపాధికల్పన గనులశాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం మందమర్రిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మొదటి నుంచి తాను బీఆర్ఎస్ కుంభకోణాలపై ప్రశ్నించానని వారి పాలనలో తనను ఎం తో ఇబ్బంది పెట్టాలని కొన్ని పరిశ్రమలపై కూడా మూసి వేయించేం దుకు కుట్రలు చేశారని అయినా భయపడలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణాలపై కూడ పదే పదే ప్రశ్నించానని తాను చెప్పిందే నిజమైందన్నారు. కుంభకోణాలతో కోట్లు కూడబెట్టుకున్నారని ఆ కోట్ల కోసమే కేసీఆర్ కుటుంబంలో కొట్లాటలు ప్రారంభమయ్యా య న్నారు. ఇష్టమొచ్చినట్టు నోరు పారేసుకున్న మాత్రాన కేసీఆర్‌ను మళ్లీ ప్రజలు ఆదరిస్తారనుకుంటే పొరపాటేనని రాష్ట్రంలో మరో పదేళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. ఇప్పుడు నీటి వనరుల గురించి కేటీఆర్ మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. ముందు ఎమ్మెల్సీ కవిత చేస్తున్న ఆరోపణలకు బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావులు జవాబు చెబితే బాగుంటుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉపేందర్‌గౌడ్‌లు తదితరులు పాల్గొన్నారు. ఫపట్టణంలోని మార్కెట్ సెంటర్‌లోని అంబేద్కర్ సంఘానికి సం బంధించిన ఆరు గుంటల ఖాళీ స్థలంలో అంబేద్కర్ కమ్యూనిటీ హా ల్‌కు నిధులు మంజూరు చేయాలని, అంబేద్కర్ క్యాంస విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రి డాక్టర్. జి. వివేక్ వెంకటస్వామి అంబేద్కర్ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ కమ్యూనిటిహాల్‌కు రూ.50 లక్షలు, కాంస్య విగ్రహం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ పట్టణ అధ్యక్షుడు మొయ్య రాంబాబు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన వెంకటాపూర్ సర్పంచ్





**జన్నారం, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం వెంకటాపూర్ సర్పంచ్ మెస్రం రాజ్ కుమార్, ఉపసర్పంచ్ రాజన్న వార్డు సభ్యులు గ్రామస్తులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**కాంగ్రెస్‌లో చేరిన రైండ్లగూడ ఉప సర్పంచ్...**
జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామ ఉపసర్పంచ్ చెట్పల్లి భూపతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఉట్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జు సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ అల్లం రవి, మాజీ ఎంపిటిసి అల్లం వెంకట్రాజం, చెవుల గంగాధర్, కిరణ్ చెట్పల్లి గంగన్న, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సూర్యగూడ సర్పంచ్ నాజీయా బేగం కాంగ్రెస్‌లో చేరిక

**గుడిహత్నూర్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని సూర్యగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి నాజీయా బేగం రహీం, డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అంబకంటి అశోక్, తోడసం దౌలత్ రావు, బాలాజీ పటేల్ పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా కాంగ్రెస్‌తో కలిసి ముందుకు సాగుతామని నాజీయా బేగం తెలిపారు. ఈ చేరిక బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలాన్ని చేకూర్చుతుందని భావిస్తున్నారు.



**25 మంది సికిల్ సెల్, తలసేమియా**

## బాధితులకు అండగా..!

**ఆదిలాబాద్, డిసెంబర్ 25 (ప్రభాత సమాచారం)**
రిమ్స్ రక్తనిధి కేంద్రంలో అవసరమైన గ్రూపు రక్తం అందుబాటులో లేకపోవటంతో పలువురు సికిల్‌సెల్, తలసేమియా బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణంలోని కళావతి రక్త నిధి కేంద్రం నిర్వాహకుడు అశోక్ బాధితులకు ఉచితంగా రక్తం అందించేందుకు ముందుకు వచ్చారు. తన రక్తనిధి కేంద్రం ద్వారా 25 మంది తలసేమియా, సికిల్‌సెల్ బాధితులను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. 25 మంది బాధితులకు అవసరమైన రక్తాన్ని ఎలాంటి ప్రాసెసింగ్ రుసుము లేకుండా పూర్తి ఉచితంగా అందిస్తానన్నారు. బాధితులు తమను ఎప్పుడైనా సంప్రదించవచ్చన్నారు. రిమ్స్‌లో రక్తం అందుబాటులో లేని సమయాల్లో బాధితులకు ఆయన ఉచితంగా రక్తం అందిస్తున్నారు.

